క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మీర్‌పేట: రోడ్డు విస్తరణ, మరమ్మతు పనుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మీర్‌పేట ఏఈ ఎస్.ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ లలితానగర్ ఫీడర్ పరిధిలోని లలితానగర్, వీరమణి కాలనీ, వెంకటేశ్వరకాలనీ, విజయా హోమ్స్, గాయత్రినగర్ ఫేజ్–2, రాఘవేంద్రనగర్, జిల్లెలగూడ బొడ్రాయి ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు. 11కేవీ విరాట్‌నగర్ ఫీడర్ పరిధిలోని వెంకటసాయి కాలనీ, దాసరి నారాయణరావుకాలనీ, బాలాజీనగర్, సాయినగర్ కాలనీ, సత్యసాయినగర్, లక్ష్మీనగర్, మిథులానగర్, కమలానెహ్రూ నగర్ కాలనీల్లో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందన్నారు.

కొహెడ ఫీడర్ పరిధిలో..

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా 11 కేవీ కొహెడ ఫీడర్ పరిధిలోని ప్రాంతాలలో గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కె.రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు కేంద్ర మంత్రికి సన్మానం

తుక్కుగూడ: కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి వీరేంద్రకుమార్‌ను గురువారం బీజేపీ ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు పార్టీ తుక్కుగూడ పట్టణ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దర్శనానికి వెళ్తున్న ఆయన్ను మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 6 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'ఎర్లీ బర్డ్'ను వినియోగించుకోవాలి

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

తుక్కుగూడ: ఎర్లీ బర్డ్ పథకం ద్వారా ముందస్తుగా తమ ఆస్తిపన్ను చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎర్లీబర్డ్ పథకాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని గృహాలు, వాణిజ్య సముదాయ భవనాల పన్నుకు ఈ పథకం వర్తిసుందన్నారు. ఈ నెల 30వరకు ఈ అవకాశం ఉంటుందని వివరించారు.

పేద ముస్లింలకు చేయూతనివ్వండి

బీజేపీ ఇన్‌చార్జి శ్రీరాములు యాదవ్



రంజాన్ తోఫాను అందజేస్తున్న శ్రీరాములు యాదవ్

పహాడీషరీఫ్: ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం కుటుంబాలను ప్రభుత్వం విద్య, వైద్య పరంగా ఆదుకోవాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వాదే ముస్తఫా బస్తీలో ముస్లిం మహిళలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని బుధవారం ఆయన రంజాన్ తోఫాను అందించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి కౌన్సిలర్ బుడుమాల యాదగిరి, నాయకులు ఖాజా పాషా, హరికృష్ణ, శ్రీకాంత్ గౌడ్, మరళి తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న చంద్రశేఖర్

కడ్తాల్: అంధత్వ నివారణ సంస్థ జిల్లా అధికారి కృష్ణ ఆదేశానుసారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రాంరెడ్డి లయన్స్ హాస్పటల్ ఏనుగొండ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. శిబిరాన్ని డాక్టర్ నాగరాజు ప్రారంభించారు. నేత్ర వైద్యుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 95 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి.. కంటి సమస్యలున్న 35 మందిని గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్‌నగర్‌లోని ఏనుగొండ రాంరెడ్డి లయన్ ఆస్పత్రికి తరలించినట్లు క్లబ్ పీఆర్‌ఓ పాషా తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ యాదయ్య, కోశాధికారి కొండల్‌రెడ్డి, మాజీ రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, సభ్యులు వెంకటయ్య, పాపా ఉన్నారు.

అభివృద్ధికి నిధులు కేటాయించండి

మంత్రికి విన్నవించిన బాచుపల్లి గ్రామస్తులు

కందుకూరు: ప్రధాన రహదారి అభివృద్ధికి నిధులు కేటాయించాలని బాచుపల్లి వాసులు మంత్రి సబితారెడ్డిని కోరారు. బుధవారం బాచుపల్లి సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఆమెకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రానికి వెళ్లేందుకు తమ పంచాయతీ పరిధిలోని పెరుగుగూడ మీదుగా కొత్తగూడ వరకు ఉన్న మట్టి రోడ్డును అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి రూ.10 లక్షలు మంజూరు చేయడానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గుండాల సురేశ్, ఉప సర్పంచ్ కొంతం ప్రేమలతా బాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కొంతం అంజిరెడ్డి, గ్రామస్తులు కె.లింగారెడ్డి, దేవోజు విష్ణుమూర్తిచారి, ఎం.శ్రీశైలం, ఎ.లక్ష్మయ్య, ఎ.నర్సింహ, జంగయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు డి.నర్సింహ, ఉపాధ్యక్షుడు ఎ.రాజు, యూత్ అధ్యక్షుడు ఎ.నరేశ్, జి.వంశీ పాల్గొన్నారు.

'కారు'గూటికి కాంగ్రెస్ కార్పొరేటర్

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్‌కు చెందిన బాలాజీనగర్ తండాకు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ నేనావత్ బాలునాయక్ బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక ఎమ్మెల్యే, విద్యాశాఖమంత్రి సబితారెడ్డి కార్పొరేటర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎవరెన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని భావించి సబితమ్మ బాటలో నడవాలని నిశ్చయించుకుని బీఆర్ఎస్‌లో చేరుతున్నానని బాలునాయక్ వెల్లడించారు. కేసీఆర్ పథకాలతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, మాజీ సర్పంచ్ బొద్ర జగన్‌రెడ్డి, టీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్ పాషా, రఘునందన్, సీనియర్ నాయకులు పి.ఆనంద్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, క్లెం ఎల్లారెడ్డి, బొద్ర మాధవరెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరు సాంబశివ తదితరులున్నారు.



బడంగ్‌పేట్: మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కార్పొరేటర్ బాలునాయక్

ఇమామ్‌లకు సన్మానం

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరులో కాంగ్రెస్ మైనార్టీ జనరల్ సెక్రటరీ జిల్లా ఎండీ అఫ్జల్‌బేగ్ ఆధ్వర్యంలో జగనేకా రాత్‌ను పురస్కరించుకుని మంగళవారం రాత్రి మసీదులో ఇమామ్‌లను ఘనంగా సన్మానించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు తరావియా చదివించిన మోలిసాబ్ పర్వేజ్, మొజం జాఫర్‌బేగ్‌లను ముస్లింలు శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ సలావుద్దీన్, జాఫర్‌బేగ్, ఎండీ నిజాముద్దీన్, ఎండీ రఫీక్ బేగ్, సంగం అధ్యక్షులు నవాబ్, ఎండీ అన్వర్, ఖయూమ్‌బేగ్, టిల్లు, అలీంబేగ్ మున్వర్, అప్సర్, సోహేల్‌బేగ్, షైబాజ్‌బేగ ఆదిల్, జహంగీర్, కరీంబేగ్, అమీన్‌బేగ్, ఇలియాజ్, కమాల్, ఫయాజ్‌బేగ్ పాల్గొన్నారు.



ఇమామ్‌లను సన్మానిస్తున్న ముస్లింలు

వీఓఏల సమస్యలను పరిష్కరించండి



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న వీఓఏలు

సీఐటీయూ మండల కన్వీనర్ బాల్‌రాజు

కందుకూరు: వీఓఏల(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజు, వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు సరస్వతి ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుటత చేపట్టిన నిరసనలో వారు మట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన వెంటనే వీఓఏలను క్రమబద్ధీకరిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆయన ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు కాలేదన్నారు. ప్రతీ కార్మికుడికి రూ.26 వేల వేతనం చెల్లించాలని చట్టం చెబుతుండగా, వీఓఏలకు కేవలం రూ.3,900 వేతనం మాత్రమే చెల్లిస్తూ పనిభారాన్ని పెంచుతున్నారన్నారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తిస్తూ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.10 లక్షల బీమా సౌకర్యం, కనీస వేతనం, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు ఎస్.రజని, డి.ఉమ, జి.స్వప్న, పి.శారద, కె.మాధవి, ఆర్.రజిత, డి.పద్మ, సౌమ్య, జయ, కల్పన, సబిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్ద మసీదులో ఇఫ్తార్

మహేశ్వరం: మండల కేంద్రంలోని పెద్ద మసీదు వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 6:30గంటలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి హాజరవుతారని చెప్పారు. ముస్లింలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రేపు గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన

పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి

తలకొండపల్లి: మండల కేంద్రంలో ఈనెల 21న ఉదయం 12గంటలకు పీఏసీఎస్ గోదాం నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రూ.76 లక్షల నాబార్డ్ నిధులతో 1000 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యం గల సింగిల్‌విండో గోదాంను నిర్మించనున్నట్లు చెప్పారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పడకల్‌లో ఉదయం 11 గంటలకు పొద్దుతిరుగుడు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎంపీ రాములు, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, సహకార సంఘం మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్ వెంకటయ్య, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్, ఎంపీపీ నిర్మల ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని చెప్పారు. ఉమ్మడి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆయన కోరారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

కడ్తాల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నవేద హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి అప్పటికప్పుడే రిపోర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి, సత్యం, యాదయ్య, రాంచంద్రనాయక్, వెంకటయ్యగౌడ్, శేఖర్‌రెడ్డి, ఆయుర్వేద వైద్యులు కల్యాణి, శిరీష, మాధవీలత, అజయ్, లీలా, నవీన్ తదితరులు ఉన్నారు.

కార్పొరేటర్ ఫొటో మార్ఫింగ్

- పార్టీ కండువాలు మార్చి సోషల్ మీడియాలో పోస్టు
- సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ శ్రీవాణి



మార్ఫింగ్ చేసిన ఫొటో

హుడాకాంప్లెక్స్: బీఆర్ఎస్ కార్యకర్తలు సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇది కాస్త వైరల్‌గా మారింది. దీంతో బుధవారం పార్టీ డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫొటో మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా కార్పొరేటర్ అని చూడకుండా పార్టీ కండువాలు మార్ఫింగ్ చేసి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై ఇప్పటికే సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశామని వివరించారు. డివిజన్ అభివృద్ధికి నిధుల కోసం ప్రశ్నిస్తే 11 కేసులు పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు పద్మారెడ్డి, అమృత, మహాలక్ష్మి, రామన్‌గౌడ్, అరుణ, దీపిక, సురేఖ, ఓంప్రకాశ్, మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి రాజ్యలక్ష్మి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లావణ్య, శిరీష తీవ్రంగా ఖండించారు.



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు తదితరులు

సమస్యలకు సత్వర పరిష్కారం

కొండల్‌రెడ్డి

హుడాకాంప్లెక్స్: కాలనీల్లో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారం కోసం పబ్లిక్ కాంటాక్ట్ ప్రోగ్రాం విత్ కాలనీ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) కార్యక్రమాన్ని మంత్రి కేటీఆర్ ఏర్పాటు చేశారని బీఆర్ఎస్ యూత్ వింగ్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి అన్నారు. మంత్రి సబితారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆయన సరూర్‌నగర్ డివిజన్ పరిధి లక్ష్మీనర్సింహాపురి కాలనీలోని జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. సాయి సంజీవిని ఆసుపత్రి సమీపంలో రోడ్డుపై మురుగు పారుతుండడంతో వాహనదారులకు, పాదచారులకు, కాలనీ వాసులకు ఇబ్బందిగా మారిందని ఇదే సమస్యను కాలనీ ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా ఎలాంటి సమస్య అయినా వెంటనే పరిష్కారం అవుతుందన్నారు. మంత్రి సబితారెడ్డి సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి కొత్త పైపులైన్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కారం చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రశాంతి, శివశంకర్, వెంకన్న, కాలనీ ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మోహనాచారి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగును పరిశీలిస్తున్న కొండల్‌రెడ్డి, కాలనీవాసులు

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

మండలి డిప్యూటీ చైర్మన్ బండారు ప్రకాశ్ ముదిరాజ్

మహేశ్వరం: శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండారు ప్రకాశ్‌ముదిరాజ్‌ను బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యదర్శి జి.అంజయ్య ముదిరాజ్ బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌ముదిరాజ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ముదిరాజ్‌ల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం పాటుపడుతోందన్నారు. ముదిరాజ్‌లను బీఆర్ఎస్‌లో చేర్పించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అంజయ్య ముదిరాజ్‌కు సూచించారు.



ప్రకాశ్ ముదిరాజ్‌ను సన్మానిస్తున్న అంజయ్య

అర్హులందరికీ న్యాయం చేస్తాం

- డీడీ కట్టిన ప్రతి ఒక్కరికీ 'డబుల్' ఇల్లు ఇస్తాం: సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం చేస్తామని, కొన్నేళ్ల క్రితం ప్రభుత్వానికి డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందిస్తామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డబుల్ ఇళ్ల లబ్ధిదారులతో సమావేశమయ్యారు. హస్తినాపురం నందనవనం కాలనీలో గతంలో దాదాపు 512 ఇళ్లను ప్రభుత్వం నిర్మించిందని, కొంతమంది తాళాలు పగులగొట్టి ఆ ఇళ్లలో అక్రమంగా నివాసం ఉంటున్నారన్నారు. వారితో రెవెన్యూ అధికారులు, పోలీసులు వారితో సమావేశం ఏర్పాటు చేసి ఆ ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని, మరోచోట ఇల్లు ఇస్తామని చెప్పారన్నారు. కొందరు ఖాళీ చేసి వెళ్లిపోగా, మరికొందరు అధికారులు చూపించిన ఇళ్లలోకి వెళ్లారన్నారు. అయితే, ఇక్కడి నుంచి వెళ్లిన వారు తమకు సరైన సదుపాయాలు లేవని తనతో చెప్పడంతో ఆ విషయాన్ని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టి తీసుకెళ్లానని సుధీర్‌రెడ్డి తెలిపారు. స్పందించిన కేటీఆర్ నందనవనంలోని ఇళ్లలో అక్రమంగా ఉంటున్న వారిని అక్కడే ఉండనీయమని కలెక్టర్‌ను ఆదేశించారని సుధీర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వానికి డీడీల రూపంలో డబ్బులు చెల్లించిన వారికి మన్సురాబాద్ ఎరుకల నాంచారమ్మ కాలనీ, వనస్థలిపురం రైతుబజార్, హయత్‌నగర్ బొమ్మల గుడి దగ్గర నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు. చెప్పుడు మాటలు విని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, దళారీల మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆండోజు సత్యంచారి, నాయకులు నారగోని శ్రీనివాస్‌యాదవ్, డేరింగుల కృష్ణ, రాంచంద్రనాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సమన్వయంతో పనిచేయండి

కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి




మాట్లాడుతున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో నెలకొన్న రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు తదితర సమస్యలను ఆయా విభాగాల అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ డీసీ మారుతీ దివాకర్‌లు మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈ నరేంద్రతేజ, శానిటేషన్ జవాన్ యాదయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు అన్నివిధాలుగా అండగా నిలబడుతుందని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్‌గూడ గ్రామంలో మంగళవారం రాత్రి హాత్‌సేహాత్ జోడో యాత్రను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, ఉచిత వైద్యం, ప్రతి కుటుంబానికి రూ.500కే గ్యాస్‌సిలిండర్, నిరుద్యోగ భృతి, ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్‌మెంట్, పావలా వడ్డీకే డ్వాక్రా సంఘాలకు రుణాలు, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు అందిస్తామన్నారు. ప్రజలను వంచిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహిపాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్‌రెడ్డి, ఈసీ శేఖర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మంగమ్మ, హనుమంతురెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ అంజనేయులు, ఉపసర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు.



చర్లపటేల్‌గూడలో పర్యటిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

రేపటి నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మీ ఆలయ 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 నుంచి 27 తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఫౌండర్ చైర్మన్ గోరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, చైర్మన్ సోమ సురేష్ తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం వారు ఆలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 21 నుంచి 27వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా తిరుచి పల్లకీ సేవ, శేష వాహన సేవ, హంస వాహన సేవ తదితర సేవలతో పాటు చిన్న , పెద్ద రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఐదు రోజుల పాటు సుదర్శనేష్టి, వరాహేష్టి, హయగ్రీవేష్టి, నృసింహేష్టి, లక్ష్మీ నారాయనేష్టి కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని కోరారు. ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు ఉంటాయని చెప్పారు. ఈ నెల 24న లక్ష్మీనారాయణ కల్యాణ మహోత్సవం, జగద్గురు ఆది శంకరాచార్య జయంతి మహోత్సవం, 27న 108 వెండి కలశాలతో అభిషేకాలు శాస్త్రయుక్తంగా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి ఐతే అంజయ్య గుప్తా, బ్రహ్మోత్సవ కమిటీ కన్వీనర్ గోరిశెట్టి అరుణ్, ధర్మాధికారి జయశంకర్ బాలగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్‌రెడ్డి, బొగ్గరపు రవీందర్, దాచేపల్లి శ్రీనివాస్, తమ్మన శ్రీధర్, శ్రీకాంత్ గాండే, ఉమాపతి, దామోదర్ గుప్తా, వనం యాదయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు